Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం ... తెలుద్దాం..

epaper.telanganaveena.com 17 సోమవారం మార్చి 2025 సంపుటి :2 సంచిక: 173 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




## తెలంగాణ ఉద్యమానికి ఘనపూర్

# పురిటిగడ్డ

ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారు : సీఎం రేవంత్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్ లో ప్రజాపాలన సభకు హాజరైన రేవంత్ రెడ్డి




2 లో

## అమెరికాను వణికించిన భీకర తుపాను..

## 34 మంది మృతి

అగ్రరాజ్యం అమెరికాను భీకర తుపాను వణికించింది. పెద్దఎత్తున టోర్నడోలు విరుచుకుపడుతున్నాయి. బలమైన గాలుల కారణంగా అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈ తుపాను ధాటికి అమెరికా వ్యాప్తంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు.



4లో

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సింగరేణికి ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ప్రైవేటైజేషనేనా?



4లో


## కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి: ఏలేటి మహేశ్వర్ రెడ్డి

బీజేఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మహేశ్వర్ రెడ్డి-బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి చర్చను పక్కదారి పట్టించారని ఆరోపణ

మేనిఫెస్టోలో లేని అంశాలను తెరపైకి తెస్తున్నారంటూ ఆగ్రహం



2



## సమంతకు ఏమైందని అభిమానుల్లో

# ఆందోళన

ఆసుపత్రి బెడ్ పై ఉన్న ఫొటోతో సమంత ఇన్ స్టా పోస్ట్

మయోసైటీస్ తో బాధపడుతున్న హీరోయిన్

నెట్టింట వైరల్‌గా మారిన సమంత పోస్ట్

టాలీవుడ్ లో ప్రముఖ హీరోయిన్ సమంత తాజాగా చేసిన ఇన్ స్టా పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ పోస్టుకు జత చేసిన ఫొటోను చూసి ఆమె అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఆసుపత్రి బెడ్ పై సమంత పడుకుని ఉండగా ఆమె చేతికి సెలైన్ ఎక్కిస్తుండడం ఈ ఫొటోలో స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో సమంతకు మళ్లీ ఏమైంది, ఆమె అరోగ్యం ఇప్పుడు ఎలా ఉందని అభిమానులు టెన్షన్ పడుతున్నారు. సమంత కొంతకాలంగా మయోసైటిస్ తో బాధపడుతున్న విషయం తెలిసిందే.అనారోగ్యం నుంచి కోలుకున్నాక 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్‌తో సమంత అభిమానుల ముందుకు వచ్చింది. ప్రస్తుతం 'రక్త బ్రహ్మాండ్' సినిమాలో నటిస్తున్న సమంత.. 'మా ఇంటి బంగారం' అనే సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తోంది. అందులో కీలక పాత్రలో నటిస్తోంది. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరుతో తొలి ప్రాజెక్టు 'శుభం' షూటింగ్ ను ప్రారంభించింది. అయితే, తాజాగా సమంత ఆసుపత్రిలో ఉన్న ఫొటోలను ఆమె స్వయంగా ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. దీంతో ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

## మేం శాంతిని కోరుకుంటుంటే... పాక్ నుంచి

# శత్రుత్వం, ద్రోహం

శాంతి ప్రయత్నాలను పాక్ విఫలం చేసిందన్న మోదీ

2002 గుజరాత్ అల్లర్లపై వివరణ

తాము ఓటు బ్యాంకు రాజకీయాలు చేయబోమని స్పష్టీకరణ



2



## ముఖ్యమంత్రి మాట్లాడే బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా కూడా

# సరిపోదు

- సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు విమర్శలు
- రుణమాఫీపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని వెల్లడి
- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

తెలంగాణ వీణ

తెలంగాణ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ డేటాను నమ్ముకుంటే, సీఎం రేవంత్ మాత్రం డర్టీ ట్రిక్స్ నమ్ముకున్నారని ఆరోపించారు. ఎలాంటి తప్పు చేయకున్నా జగదీశ్ రెడ్డిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దారుణమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా మొత్తం సరిపోదని ఎద్దేవా చేశారు.

మిగతా 2 లో

## నిన్న రాత్రి మా ఇంట్లోకి

# గుర్తు తెలియని వ్యక్తి



ఇంట్లోని సీసీకెమెరాల కనెక్షన్ కట్ చేశాడన్న డీకే అరుణ

గంటన్నర పాటు తమ ఇంట్లో ఉన్నాడని వెల్లడి

వస్తువులేమీ తీసుకెళ్లలేదని వివరణ

తమకు భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలని విజ్ఞప్తి

గత రాత్రి తమ ఇంట్లోకి ఓ దుండగుడు చొరబడ్డాడని బీజేపీ ఎంపీ డీకే అరుణ వెల్లడించారు. కిచెన్, డైనింగ్ హాల్ లో ఉన్న సీసీ కెమెరాల కనెక్షన్ కట్ చేశాడని తెలిపారు. ఆ గుర్తుతెలియని వ్యక్తి దాదాపు గంటన్నర పాటు తమ ఇంట్లో ఉన్నాడని వివరించారు. తాను ఇప్పటికే చాలాసార్లు భద్రత కోసం అడిగానని, కానీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని డీకే అరుణ ఆరోపించారు. తమ కుటుంబానికి భద్రత చాలా అవసరం అని స్పష్టం చేశారు. నిన్న రాత్రి తమ ఇంట్లోకి ప్రవేశించిన ఆ వ్యక్తి... చోరీ కోసం వచ్చి ఉంటే ఏదైనా పట్టుకెళ్లి ఉండాలి... కానీ అలా జరగలేదు అని డీకే అరుణ వెల్లడించారు. ఇప్పటికైనా తమ భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తన తండ్రిపై దాడి జరిగిన సంగతి తెలిసిందేనని, తాజా ఘటనతో తమ కుటుంబ సభ్యులు చాలా ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

Title Code : 12280
Email : telanganaveenaofficial@gmail.com
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గ్రామ పంచాయతీలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి సాధించాయి. దేశంలో 20 పంచాయతీలను ఆదర్శ పంచాయతీలుగా ఎంపికచేస్తే తెలంగాణ ఏకంగా 19 అవార్డులు సాధించింది. కేసీఆర్ నాయకత్వంలో పనిచేసిన సర్పంచులు దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ఇచ్చారు. హరితహారం ఒక విప్లవం లాగా సాగింది. ప్రతి పల్లెలో తడి, పొడి చెత్తకు ట్రాక్టర్ కొనుగోలు చేసినం. చెత్తను వేరు చేసేందుకు డంపింగ్ యార్డ్ నిర్మించాం. ప్రతి గ్రామంలో వైకుంఠ ద్వారాలు నిర్మించాం. ప్రతి పల్లెలో ప్రకృతి వనాలు నిర్వహించాం.

రెవెన్యూ గ్రామ పంచాయతీల్లో రైతు వేదికలు, గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించాం. మన ఊరు-మన బడి కార్యక్రమాలు చేపట్టాం. అలాగే, ప్రతి పల్లెలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీరోడ్లు, ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశాం. 30 రోజుల ప్రణాళిక ద్వారా చెత్తాచెదారం తొలగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు యజ్ఞంలా పనిచేశాం. 2019 నుంచి 24 వరకు మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం ద్వారా సీసీరోడ్లు, భవనాలు నిర్మించాం. అయితే, ఇప్పుడు నిధుల విడుదలలో జాప్యం వల్ల ఇబ్బందులు పడుతున్నాం.

అప్పట్లో కరోనా వైరస్ కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగాలేక ప్రతినెల గ్రామ పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధుల్లో జాప్యం జరిగింది. దీంతో అప్పట్లో ప్రతిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్%ొ% సర్పంచుల వైపు ఉన్నట్టు నమ్మించి, మాయమాటలు చెప్పి ఇందిరాపార్క్ వద్ద సర్పంచ్‌లతో ధర్నా చేయించింది. అప్పుడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి మా వైపున మాట్లాడారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక బిల్లులపై ఆయనకు వినతిపత్రం ఇస్తే కనీసం స్పందించలేదు. ఇప్పటికి మూడుసార్లు వినతిపత్రం అందించాం. ప్రజాభవన్‌లో ప్రజావాణి కార్యక్రమంలో బిల్లుల గురించి దరఖాస్తు చేసుకోవాలని చెప్తే అక్కడా చేసుకున్నాం. దరఖాస్తు చేసి మూడు నెలలైనా స్పందనలేదు.

ఎమ్మెల్యేల నుంచి మంత్రుల వరకు అందరికీ మా సమస్యను చెప్పి బిల్లులు విడుదల చేయాలని అడిగితే రేపు, మాపు అంటూ దాటవేస్తున్నారు. ఎంపీడీవోలు మొదలు కలెక్టర్లు, పంచాయతీరాజ్ కమిషనర్‌కు, ప్రిన్సిపల్ సెక్రటరీకి బిల్లుల కోసం మొరపెట్టుకున్నాం. అడిగినప్పుడల్లా నెల రోజులు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల తర్వాత బిల్లుల కోసం సీఎంను కలిసినా స్పందించలేదు. ఇక లాభం లేదని 3 వేల మంది సర్పంచులతో కలిసి సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పాటై 'చలో హైదరాబాద్' నిర్వహించి హైదరాబాద్ గన్‌పార్క్ అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలిపాం. తెచ్చిన డబ్బులకు అప్పులు పెరిగిపోతున్నాయి.

ప్రభుత్వానికి విన్నవించినా స్పందన లేకపోవడంతో పార్లమెంటు ఎన్నికల బరిలో దిగాలని నిర్ణయిస్తే సీతక్క అడ్డుకున్నారు. త్వరలోనే బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికి 9 నెలలు గడిచాయి. బిల్లులు రాకపోవడంతో నిర్మల్ జిల్లాకు చెందిన సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబాబాద్ సర్పంచ్ భర్త అప్పుల బాధతో మరణించాడు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సాలా శంకర్ నాయక్ వైద్యానికి డబ్బుల్లేక మరణించినా ప్రభుత్వం పట్టించుకోలేదు. డిసెంబర్ లోపు పంచాయతీలకు బిల్లులు చెల్లిస్తామని మంత్రి పొన్నం చెప్పినా ఇప్పటి వరకు విడుదల కాలేదు.మా సమస్యలు పరిష్కారం కాకుంటే గాంధీ మార్గంలో 'చలో సెక్రటేరియట్' నిర్వహించి శాంతియుతంగా నిరసన తెలుపుతామని పిలుపునిస్తే అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేశారు. సర్పంచులను ఇండ్ల దగ్గర అరెస్ట్ చేసి హైదరాబాద్ రాకుండా అడ్డుకున్నారు. ఇంకెన్నాళ్లు మాకీ గోస? గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా, అభివృద్ధి పనులను అడ్డుకోవడం సీఎంకు సరికాదు. మేం చేసిన అభివృద్ధి పనుల బిల్లులు వెంటనే చెల్లించాలి. లేదంటే ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుంటాం. మా పదవీకాలం అయిపోయి 13 నెలలు అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అప్పులు భరించలేక సర్పంచ్ కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి పెండింగ్ బిల్లులు ఇప్పించాలని వేడుకుంటున్నాం.

మొదటి పేజీ తరువాయి

# ముఖ్యమంత్రి మాట్లాడే బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా కూడా సరిపోదు

కేసీఆర్ చావును కోరుకున్న రేవంత్, ఆ తర్వాత మాట మార్చి బీఆర్ఎస్ ను అన్నానని చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జానారెడ్డిని కేసీఆర్ ఎప్పుడూ గౌరవంగా సంబోధించేవారని గుర్తు చేశారు.రుణమాఫీపై రేవంత్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. సంపూర్ణ రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. రాష్ట్ర భవిష్యత్తు పట్ల కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని జీఎస్డీపీలో నంబర్ వన్ గా, తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిపామని గుర్తు చేశారు. విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలోనూ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపామని చెప్పారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. రైతు బంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి సైతం ప్రశంసించిందని గుర్తు చేశారు.రాష్ట్రం పట్ల ప్రస్తుత సర్కారుకు బాధ్యత లేని కారణంగానే ప్రాజెక్టులు అగ్గిపెట్టెల్లా కూలిపోతున్నాయని, పంటలు ఎండిపోతున్నాయని హరీశ్ రావు దుయ్యబట్టారు. రేవంత్ నిర్లక్ష్యం వల్ల రైతులు, చేనేత కార్మికులు, ఆటో కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పదవి కోసం కేటీఆర్ తో తాను పోటీ పడలేదని, తామిద్దరం ఉద్యమకారులమని, కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశామని హరీశ్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ఆదేశాలను తు.చ తప్పకుండా పాటించే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలమని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని లాంటి రేవంత్ రెడ్డి పీడను వదిలించడానికి తాము పోటీ పడతామని హరీశ్ రావు తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయడం కోసం, మేలు చేయడం కోసం, ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ఆయన వెంటపడతామని అన్నారు. ముక్కు పిండి మరీ మహాలక్ష్మి కింద రూ.2500 ఇప్పించడం కోసం, రైతు రుణమాఫీ పూర్తయ్యే వరకు, రైతులకు రూ.15 వేల రైతు బంధు డబ్బులు పడే వరకు రేవంత్ రెడ్డిని వెంబడిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి ఒక్కొక్కరినీ తొక్కుకుంటూ, సీనియర్లపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి, రూ.50 కోట్లకు పీసీసీ పదవి కొనుక్కున్నారని కొందరు చెప్పారని హరీశ్ రావు ఆరోపించారు.

మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ ఉద్యమానికి ఘనపూర్ పురిటిగడ్డ

తెలంగాణలో ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని, రాణి రుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ వంటి వీరనారీమణులు పాలించిన నేల ఇది అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఈ ప్రాంతం పురిటిగడ్డ అని ఆయన అభివర్ణించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మామునూరు ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని, ఇప్పుడుది నిలుపుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ.800 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిందని ఆయన విమర్శించారు.ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారని మండిపడ్డారు. ఉచిత కరెంటు పేరుతో డిస్కంలకు భారీగా బకాయిలు పెట్టారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్లను అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రధాన కారణమైన ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నాయని, ఒక్క సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం గత ప్రభుత్వం చేసిన అప్పులకు సరిపోవడం లేదని, అయినప్పటికీ సంక్షేమ పథకాలకు నిధులు ఆపడం లేదని ఆయన స్పష్టం చేశారు. కడియం శ్రీహరి నిజమైన నాయకుడని, ఆయన తన కోసం ఎలాంటి పైరవీలు చేయకుండా ప్రజల కోసమే పథకాలు అడుగుతారని రేవంత్ రెడ్డి కొనియాడారు.కడియం కావ్యను ఎంపీగా గెలిపిస్తే పార్లమెంటులో కొట్లాడి వరంగల్‌కు ఎయిర్‌పోర్టు, ఖాజీపేటకు రైల్వే డివిజన్‌ను తీసుకువచ్చిందని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును లక్షల కోట్లు పెట్టి నిర్మించినా అది మూడేళ్లు కూడా నిలబడలేదని, అది కాళేశ్వరం కాదని కూలేశ్వరం అని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎన్ని, బీఆర్ఎస్ నిర్మించినవి ఎన్నో చర్చకు సిద్ధమా? అని కేసీఆర్‌కు ఆయన సవాల్ విసిరారు.

## లింగాపూర్ మండలంలో మీనాక్షి నటరాజన్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఆత్రం సుగుణక్క

**జన్నారం 16 మార్చి (తెలంగాణ వీణ )**

ఇందిరా ఫెలోషిప్ కార్యక్రమంలో భాగంగా ఈనెల చివరి వారంలో కొమరంభీం జిల్లా,లింగాపూర్ మండలం,చోర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ రెండు రోజులపాటు పర్యటిస్తారని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆత్రం సుగుణక్క,జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ తెలిపారు.ఈ మేరకు ఏర్పాట్లను పరిశీలించటానికి ఆత్రం సుగుణక్క, చోర్ పల్లి గ్రామంలో ఆదివారం పర్యటించి గ్రామస్తులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ గిరిజన,ఆదివాసిగూడాల్లో ప్రజల సమస్యలను తెలుసుకోవటానికి మీనాక్షి నటరాజన్ తొ పాటు మంత్రి సీతక్క,శక్తి అభియాన్, ఇందిరా ఫెలోషిప్ సభ్యులు, సామాజిక కార్యకర్తలు చుట్టుపక్కల ఉన్న ఆదివాసి గిరిజన గ్రామాల్లో రెండు రోజులపాటు పర్యటించి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ఇందిరా ఫెలోషిప్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోయం ముకుంద్,మాజీ సర్పంచ్ మర్సుకొల మనోహర్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.





మొదటి పేజీ తరువాయి

## మేం శాంతిని కోరుకుంటుంటే... పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికన్ ఏఐ రీసెర్చర్, ప్రముఖ పాడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ నిర్వహించిన ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ పాకిస్థాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. భారతదేశం శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తుంటే, అందుకు బదులుగా పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయని అన్నారు.2014లో తన ప్రమాణ స్వీకారానికి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని, తద్వారా ఇరు దేశాల మధ్య సంబంధాలకు ఒక కొత్త ప్రారంభం ఉంటుందని ఆశించానని మోదీ గుర్తు చేసుకున్నారు. జ్ఞానం కలిగి వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని, వారు నిరంతర పోరాటాలు, అశాంతి, భయంకరమైన ఉగ్రవాదంతో విసిగిపోయారని మోదీ అన్నారు.తన మొదటి పదవీకాలంలో పాకిస్థాన్‌తో సంబంధాలను మెరుగుపరిచేందుకు తాను చేసిన ప్రయత్నాలకు ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన చెప్పారు. దశాబ్దాలలో ఎన్నడూ లేని విధంగా ఇది ఒక దౌత్యపరమైన ప్రయత్నమని ఆయన అన్నారు. తన విదేశాంగ విధానాన్ని ప్రశ్నించిన వారే, తాను సార్క్ దేశాధినేతలందరినీ ఆహ్వానించానని తెలుసుకుని ఆశ్చర్యపోయారని, అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన జ్ఞాపకాలలో ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని చక్కగా వివరించారని మోదీ తెలిపారు. ఇది భారతదేశ విదేశాంగ విధానం ఎంత స్పష్టంగా, నమ్మకంగా ఉందో చెప్పడానికి నిదర్శనమని, భారతదేశం శాంతికి, సామరస్యానికి కట్టుబడి ఉందని ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపామని, అయితే ఆశించిన ఫలితం రాలేదని ఆయన అన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. ట్రంప్‌పై గత సంవత్సరం జరిగిన హత్యాయత్నాల గురించి ప్రస్తావిస్తూ, అమెరికా అధ్యక్షుడి ధైర్యాన్ని, నిబద్ధతను మోదీ కొనియాడారు. డొనాల్డ్ ట్రంప్‌తో తనకు బలమైన అనుబంధం ఉందని ఆయన అన్నారు.2002 గుజరాత్ అల్లర్ల గురించి మోదీ మాట్లాడుతూ... గోద్రా ఘటనపై తప్పుడు కథనాలు ప్రచారం చేశారని అన్నారు. 2002కు ముందు గుజరాత్‌లో 250కి పైగా అల్లర్లు జరిగాయని, మతపరమైన హింస తరచుగా జరిగేదని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రపంచం కూడా ఉగ్రవాద కార్యకలాపాలు, హింస పెరుగుదలను చూసిందని ఆయన అన్నారు. 2002 నుండి గుజరాత్ రాష్ట్రంలో ఒక్క అల్లరు కూడా జరగలేదని ప్రధాని నొక్కి చెప్పారు. తన ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడదని, "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్" అనే సూత్రాన్ని అనుసరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అల్లర్ల తర్వాత తన ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రజలు ప్రయత్నించారని, కానీ చివరికి న్యాయం గెలిచిందని, కోర్టులు తనకు క్లీన్ చిట్ ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి : ఏలేటి మహేశ్వర్ రెడ్డి

బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డూప్ ఫైట్ చేస్తున్నాయని, బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి చర్చను పక్కదారి పట్టించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, మేనిఫెస్టోలో లేని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళన, హైడ్రా వంటి అంశాలను ఎందుకు తెరపైకి తెస్తున్నారని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్ దుబాయ్ లో ఏం చేశారో రికార్డులు ఉన్నాయని రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ, వాటిని ఎందుకు బయటపెట్టడం లేదని ఆయన నిలదీశారు. కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ వంటి అంశాలపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి హామీలను విస్మరించి, ప్రశ్నలకు దాటవేస్తూ ఏకపాత్రాభినయం చేస్తున్నారని అన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇవాళ అసెంబ్లీలోని బీజేఎల్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సమాధానాలు చెప్పకుండా ఎదురుదాడి చేస్తున్నారని, ఆయన ప్రసంగం నిస్సారంగా ఉందని తెలిపారు.శాసనసభలో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, అయితే వాటి ఊసే లేదని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధమా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు ముఖం చూపించలేని స్థితిలో రేవంత్ సర్కార్ ఉందని ఆయన విమర్శించారు. అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని చెప్పడం సరికాదని, రుణామాఫీ పూర్తయిందని గవర్నర్ చేత అబద్ధాలు చెప్పించారని ఆయన ఆరోపించారు. నిర్మల్ జిల్లాలో రుణమాఫీ పూర్తయిందని నిరూపిస్తే తాను ఎలాంటి శిక్షకైనా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ,
లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811




**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే వెనకి తీసుకోవాలి అని స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ విద్యానగర్ జిల్లా కన్వీనర్ హరి ప్రసాద్ మీడియా సమావేశం లో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యునివర్సిటీ వేదికగా విద్యార్థుల సమస్యలను ప్రశ్నిస్తున్న పట్టించుకోకుండా పరిష్కారం చేయడం సాధ్యం కాక ధర్నాలు చేయొద్దు, ప్రశ్నించవద్దు, నినాదాలు ఇవ్వొద్దు అని జారీ చేసిన ఉత్తర్వులని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఖండిస్తుంది. ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసి విజయాలను సొంతం చేసుకున్న గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అలాంటి ప్రఖ్యాతిగాంచిన యునివర్సిటీ లో అధికారులు సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టేది పోయి అక్రమ దందాల కోసం యూనివర్సిటీ అధికారులు ఇలాంటి ఉత్తర్వులను జారీ చేశారు. విద్యార్థుల సమస్యలపైన ప్రశ్నించొద్దు అని విద్యార్థుల గొంతును నొక్కుతూ కాంగ్రెస్ నాయకుల కండువా కప్పుకొని పనిచేస్తున్న యూనివర్సిటీ అధికారులు వెంటనే జారీ ఉత్తర్వులని ఉపసహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ బందుకు పిలుపునిచ్చారు.

# సాగునీటి కోసం రైతులు రాస్తారోకో

**తెలంగాణ వీణ, చేగుంట**

సాగునీటి కాలువకోసం గజ్వేల్ నుండి చేగుంట కి వచ్చే దారిని కసాన్ పల్లి, చందయి పెట్, మాచిన్ పల్లి, పోతన్ పల్లి గ్రామ రైతులు రాస్తారో చేయడం జరిగింది, సంఘటన స్థలానికి చేరుకున్న దౌల్తాబాద్ పోలీసులు , ఎస్ ఐ ఇరిగేషన్ డి ఈ,తోగుట సర్కిల్ ఇన్స్పెక్టర్ తో రేపు మాట్లాడి న్యాయం చేస్తా అని చెప్పడంతో రైతులు ధర్నాను విరమింప చేశారు , అనంతరం రైతులు మాట్లాడుతూ రామాయంపేట వెల్ కెనాల్ నుండి మా గ్రామాలకు నీళ్ల ఇవ్వండి, మా ఎనిమిది గ్రామాల ప్రజలు బతుకుతారు, అలాగే రామాయంపేట వెల్లే కెనాల్ నుండి కేవలం 100 మీటర్ వరకు చిన్న కాలువ తీస్తే మాకు నీళ్ల వస్తాహి,మేము ఎన్ని సార్లు ఎంపీ, లకు, ఎమ్మెల్యేలకు, అలాగే అధికారులకు విన్నవించిన ఎవరు పట్టించుకోలేదని అన్నారు, ఇప్పటికైనా జిల్లా మంత్రివర్యులు కొండ సురేఖ, అలాగే దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దీని పైన వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు



# ఉస్మానియా యూనివర్సిటీ లో ధర్నాలు, నిరసనలు నిషేధిస్తూ విసి ఈ నెల 13 న విడుదల చేసిన సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ - జీవన్ ఎబివిపి

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఎబివిపి ఆధ్వర్యంలో సర్క్యులర్ పేపర్ ను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు... ఈ సందర్భంగా జాతీయ నాయకుడు జీవన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల సమన్వయకర్త తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మూలం ఉస్మానియా విశ్వవిద్యాలయం, వందేమాతరం ఉద్యమం నుండి మొదలై తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాలకు ఊతమిచ్చింది... పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల గుండె చప్పుడు, చదువుల తల్లి, రాష్ట్రానికి ఉద్యమ స్ఫూర్తిని నేర్పిన గడ్డ ఉస్మానియా. అలాంటి ఉద్యమాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు నిర్వహించ వద్దు, నినాదాలు చేయవద్దు, గొంతు ఎత్త వద్దు, అధికారులు తప్పు చేస్తే ప్రశ్నించకూడదు, ఉపాధ్యాయులు క్లాసులు చెప్పకపోతే మా క్లాస్ చెప్పండి అని గొంతు ఎత్తకుండా, లైబ్రరీలు సరిగ్గా లేవని, హాస్టల్లో భోజన పరిస్థితి మరి అత్యంత దరిద్రంగా ఉంది మాకు నాణ్యమైన భోజనం పెట్టండి, మౌలిక వసతులు సరిగ్గా లేవు వాటిని కల్పించండి అడుగుతే కూడా కేసులు పెడతాం అనడం,



విద్యార్థులు ధర్నాలు చేస్తే అక్రమ కేసులు పెడుతాం ప్రజాపాలన పేరుతో ప్రగల్భాలు పలుకుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము చేత నియమించబడ్డ %ఎజ% కుమార్ కఠినమైన చర్యలు తీసుకుంటాం అని విద్యార్థుల హక్కులను కాలరాస్తూ సర్క్యులర్ విడుదల చేయడం సిగ్గుచేటు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాగంలో ప్రజలకు విద్యార్థులకు కల్పించిన ఆర్టికల్ -19(పౌరుని స్వేచ్ఛని) హరించి విద్యార్థుల యొక్క హక్కులను కాలరాయడమే అంటే భారత రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టే అని విద్యార్థులు లోకం భావిస్తుంది...

# ఉమ్మడి చేగుంట నర్సింగ్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ జగదీష్ రెడ్డి ల దిష్టిబొమ్మ దహనం



**తెలంగాణ వీణ,చేగుంట**

దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండల కేంద్రం లో నిరసన కార్యక్రమం చేపట్టారు. అసెంబ్లీలో దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీ జగదీశ్ రెడ్డి టిఆర్ఎస్ ఎమ్మెల్యే పై అలాగే ఆయనకు మద్దతు తెలుపుతున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యే టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కేటీఆర్ ల శాసనసభ్యత్వాన్ని రద్దుచేసి చట్ట పరంగా వారిపై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని గాంధీ విగ్రహం దగ్గర ధర్నా చేశారు. అనంతరం కేటీఆర్, జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగాల గోవర్ధన్, రాజేష్,ఉపాధ్యక్షుడు మసాయిపెట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మొజామిల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, మోహన్ నాయక్, యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్ గౌడ్, బాసరాజు, జిల్లా మహిళా నాయకురాలు కుర్మ లక్ష్మి, బద్య నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికుడికి ఆర్థిక సాయం అందించిన అయిత పరంజ్యోతి

**తెలంగాణ వీణ,చేగుంట**

చేగుంట పట్టణానికి చెందిన మేజర్ గ్రామపంచాయతీ సపాయి కార్మికుడు ఎర్ర రమేష్ (32) అనారోగ్యంతో రాత్రి మరణించాడు, విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ఎర్ర యాదగిరి, బక్క దశరథం, నాగరాజు, సాయిబాబా, పొట్టి గణేష్, దుర్గయ్య, మైసయ్య, చంద్రయ్య, బాలు, అక్బర్, తదితరులు పాల్గొన్నారు,






# ఘనంగా వసంతోత్సవం ( పల్లకి ఉత్సవం)

**గంపలగూడెం, తెలంగాణ వీణ ప్రతినిధి**

తెలుగు రాష్ట్రాల లో ప్రసిద్ధిగాంచిన, ఎన్ టి ఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానము నందు బ్రహ్మోత్సవాల్లో భాగంగా 16-3 -20 25 ఆదివారం నాడు శ్రీ వేణుగోపాల స్వామి వారి పల్లకి ఉత్సవం ఘనంగా జరిగినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. ఉదయం సుప్రభాత సేవ, ప్రాత: కాలార్చనలు , నిత్య హోమము , చూర్ణోత్సవము , వసంతోత్సవము, పూర్ణాహుతి, చక్రస్నానము తదితర విశేష పూజ కార్యక్రమం నిర్వహించబడింది. సాయంత్రం4-30 నిమిషములకు శ్రీ స్వామి వారు పల్లకి ఉత్సవంగా బయలుదేరి తిరువీధులు వేంచేశారు. రాత్రి 7 గంటలకు వేణుగోపాలస్వామి వారి తెప్పోత్సవం ఘనంగా జరుపబడింది. ఈ కార్యక్రమంలో అర్చక బృందం, గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, వడ్లమూడి రాజశేఖర్, వనమా చినబాబు, భక్తులు



# సేవే పరమ వాదిగా పనిచేస్తున్న మంచి కట్ల

## సఫాయి కార్మికుడికి ఆర్థిక సాయం

## అందించిన మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్

**తెలంగాణ వీణ, చేగుంట**

చేగుంట పట్టణానికి చెందిన మేజర్ గ్రామపంచాయతీ సపాయి కార్మికుడు ఎర్ర రమేష్ (32) అనారోగ్యంతో రాత్రి మరణించాడు, విషయం తెలుసుకున్న చేగుంట సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు,తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ఎర్ర యాదగిరి, బక్క దశరథం, నాగరాజు, సాయిబాబా, పొట్టి గణేష్, దుర్గయ్య, మైసయ్య, చంద్రయ్య, బాలు, అక్బర్, తదితరులు పాల్గొన్నారు,



మొదటి పేజీ తరువాయి

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సింగరేణికి ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ప్రైవేటైజేషనేనా?: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సింగరేణిలో అత్యంత కీలక పోస్టులను ప్రైవేటు కాంట్రాక్టు పద్ధతిలో నియమించడంపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ చెప్పిందే నిజమవుతున్నదని, కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అక్షర సత్యమని తేలిపోయిందన్నారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాక్లులను ప్రైవేటుపరం చేసి, ఇప్పుడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను కూడా ప్రైవేటుకు కట్టబెట్టడం, ముంచుకొస్తున్న ముప్పుకు మరో ప్రమాద హెచ్చరిక అని చెప్పారు. దేశంలోనే వందేండ్ల చరిత్ర కలిగిన తొలితరం ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసి నీరుగార్చే కుతంత్రాలు కార్మికుల హక్కులకు మరణశాసనాలేనని తెలిపారు. లాభాల పంట పండించి దేశ విద్యుత్ అవసరాలు తీర్చడంలో మూలస్తంభంలా నిలిచినందుకు సింగరేణి సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్.. ప్రైవేటైజేషనేనా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తామని చెప్పారు. కార్మికుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చవిచూపిస్తామన్నారు.

### సింగరేణి ప్రైవేటీకరణ కుట్రలు..

సింగరేణి ప్రైవేటీకరణ కుట్రలు ఒక్కొక్కటీ బట్టబయలు అవుతున్నాయా? దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయా? ఇప్పటికే రెండు బ్లాక్ల గనులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన పాలకులు, తాజాగా ప్రైవేటీకరణలో భాగంగా మలి అడుగులు వేశారా? అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. అత్యంత కీలకమైన సెక్యూరిటీ (రక్షణ విభాగం), వైద్య విభాగాల్లోని ఇద్దరు ఉన్నతాధికారులను ప్రైవేటు కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించడానికి తాజాగా యాజమాన్యం జారీచేసిన నోటిఫికేషనే ఆ అనుమానాలకు తావిస్తున్నది. సింగరేణి ప్రైవేటీకరణలో భాగంగా ఇప్పటికే కేంద్రం గనులకు వేలం వేస్తున్నది.సింగరేణికి చెందిన రెండు బ్లాక్లను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టింది. కేంద్రం తీసుకున్న ఇలాంటి చర్యలను రాష్ట్ర సర్కార్ ఏనాడూ పెద్దగా వ్యతిరేకించలేదు. ప్రస్తుతం అత్యంత కీలక విభాగాల్లోని అత్యున్నత పోస్టుల్లో ప్రైవేటు వ్యక్తులను తీసుకునేందుకు చేపట్టిన చర్యలపై కార్మిక వర్గాలు మండిపడుతున్నాయి. ఇటీవల సింగరేణిలో జరుగుతున్న పలు పరిణామాలను లోతుగా గమనిస్తే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### కీలక పోస్టులకు కాంట్రాక్టు పద్ధతా?

సింగరేణి సంస్థలో అత్యంత కీలకమైన సెక్యూరిటీ (రక్షణ విభాగం) వింగ్కు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, మెడికల్ (వైద్య విభాగం) వింగ్కు చీఫ్ మెడికల్ సర్వీసెస్ ఆఫీసర్ పోస్టులను ప్రైవేటు కాంటాక్టు పద్ధతిలో నియమించేందుకు సింగరేణి సంస్థ తాజాగా నోటిఫికేషన్ జారీచేసింది. ఈ రెండు పోస్టులకు ఈ నెల 10 నుంచి 24 వరకు దరఖాస్తులకు గడు వు ఇచ్చింది. 63 ఏండ్లలోపు వయసు కలిగిన రిటైర్డ్ అధికారులు అర్హులని, నెలకు రూ.2 లక్ష ల చొప్పున జీతభత్యాలు ఉంటాయని నోటిఫికేషన్లో పేర్కొన్నారు. పోలీస్ శాఖలో డీఎస్పీ ఆపై స్థాయిలో రిటైర్డ్ అయిన వారికి రక్షణ విభాగంలో, మెడికల్ విభాగంలో రైల్వే ఇతర ప్రభుత్వరంగ దవాఖానలలో 10 నుంచి 15 ఏండ్ల అనుభవం కలిగిన రిటైర్డ్ అధికారులకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నది. ప్రస్తుతం రక్షణ విభాగానికి సెక్యూరిటీ చీఫ్గా జీఎం వ్యవహరిస్తున్నారు. వైద్య విభాగానికి సీఎంవో ఉన్నతాధికారిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ వ్యవహరిస్తున్నారు. కొత్తగా తీసుకునే వారిని ప్రస్తు తం ఉన్నతాధికారుల స్థానంలో నియమిస్తా రా? లేదా అదనపు బాధ్యతలు అప్పగిస్తారా? లేకుంటే ఈ రెండు వింగ్లను వీరి పరిధిలోకి తీసుకెళ్తారా? లేక యథావిధిగా కొనసాగిస్తా రా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### రక్షణ విభాగంలో అవినీతికి ఆస్కారం?

అత్యంత కీలకమైన విభాగాల్లో సింగరేణి సంస్థ కాంట్రాక్టు పద్ధతిలో ఉన్నతాధికారులను నియమించేందుకు తీసుకున్న నిర్ణయంపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. సింగరేణి సంస్థలో 11 భూఉపరితల ఓపెన్ కాస్ట్ గనులు, 22 భూగర్భ గనులు పనిచేస్తున్నా యి. వీటికి తోడుగా అనేక విభాగాలు ఉన్నా యి. వీటన్నింటిలో బొగ్గు స్క్రాప్ ఇతర సామగ్రిని దొంగతనానికి గురికాకుండా ప్రస్తుతం సింగరేణి సెక్యూరిటీ అండ్ ప్రొటెక్షన్ కార్ప్స్ (ఎస్అండ్పీసీ) విభాగం పనిచేస్తున్నది. ఈ విభాగంలో ప్రైవేటు ఉన్నతాధికారి ప్రవేశించి వారిపై ఆధిపత్యం కొనసాగిస్తే వర్గపోరు తప్పదని హెచ్చరిస్తున్నారు. వీరివల్ల అవినీతి అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్న చర్చ కూడా కార్మిక వర్గాల్లో నెలకొన్నది.

### మెడికల్ అన్ఫిట్లో తలదూర్చే అవకాశం?

సింగరేణి సంస్థ వైద్య విభాగంలో ఇప్పటికే పలు అన్ఫిట్ కేసుల్లో భారీగా డబ్బు చేతులు మారుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. మరో ఉన్నతాధికారిని కాంట్రాక్ట్ పద్ధతిలో ని యమిస్తే ఆయనకు ఉన్న విశేష అధికారాలతో మెడికల్ అన్ఫిట్ దందాలో తలదూర్చే అవకాశం ఉంటుందనే ఆరోపణలు వస్తున్నాయి. కోట్ల రూపాయలకు అవినీతికి ఆస్కారం ఉంటుందనే విమర్శలు వస్తున్నాయి. ఉన్న ఆ రెండు విభాగాలను పటిష్ఠం చేయడానికి బదులు, కాంట్రాక్టు ఉద్యోగాల పేరిట ప్రైవేటీకరణ చర్యలకు దిగుతున్నట్టు కార్మికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ పరిణామాలను పరిశీలిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మకంగా సింగరేణిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి అడుగులు వేస్తున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# అమెరికాను వణికించిన భీకర తుపాను.. 34 మంది మృతి

మిస్సౌరీ లోని బేకర్స్ఫీల్డ్ ప్రాంతంలో టోర్నడో కారణంగా 12 మంది మృతిచెందినట్లు స్టేట్ హైవే పెట్రోల్ అధికారులు తెలిపారు.ఆర్కాన్సాస్ రాష్ట్రంలోని ఇండిపెండెన్స్ కౌంటీలో ముగ్గురు మృత్యువాతపడ్డారు. ఎనిమిది కౌంటీల్లో 50 మందికిపైగా గాయపడినట్లు ఆర్కాన్సాస్ అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 కౌంటీల్లో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు పేర్కొన్నారు. అనేక ఇళ్లు ధ్వంసమైనట్లు తెలిపారు. విద్యుత్ లైన్లు, చెట్లు కూలి పోయాయని ఆర్కాన్సాస్ డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ సేఫ్టీ ఒక ప్రకటనలో తెలిపింది. గవర్నర్ సారా హుకాబీ శాండర్స్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అధ్యక్షుడు ట్రంప్తో తాను మాట్లాడానని, ప్రజల రక్షణకు చర్యలు తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. టెక్సాస్ పాన్హ్యాండిల్లోని అమరిల్లో కౌంటీలో దుమ్ము తుపాను కారణంగా జరిగిన కారు ప్రమాదాల్లో ఏడుగురు చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఇక మిసిసిపీలో ఆరుగురు మృతి చెందారు.

అమెరికా వ్యాప్తంగా బలమైన గాలుల ప్రభావం వల్ల అనేక ప్రాంతాల్లో మరణాలు సంభవించాయి. అంతేకాకుండా 100కి పైగా అడవుల్లో మంటలు చెలరేగినట్లు సమాచారం. శనివారం సంభవించిన టోర్నడోల కారణంగా తూర్పు లూసియానా, మిస్సిస్సిప్పి, అలబామా, పశ్చిమ జార్జియా, ఫ్లోరిడా పాన్హ్యాండిల్ ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. టోర్నడోలు మరిన్ని వచ్చే అవకాశం ఉందని, అందులో కొన్ని ప్రమాదకర స్థాయిలో ఉండవచ్చని జాతీయ వాతావరణ సేవల విభాగం హెచ్చరికలు జారీ చేసింది. టెక్సాస్, కాన్సాస్, దక్షిణ అమెరికా రాష్ట్రాల్లో దీని ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

# బాసర బిజెపి పట్టణ అధ్యక్షుడు సుభాష్ యాదవ్ అన్న కూతురు అమ్ములు జన్మదిన వేడుకలు

**బాసర:తెలంగాణ వీణ**

బాసర బిజెపి పట్టణ అధ్యక్షుడు జిడ్డు సుభాష్ యాదవ్ అన్న కూతురు అమ్ములు పుట్టినరోజు ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు. భక్తులకు బుక్స్ పెన్స్ పలకలు పంపిణీ చేశారు అమ్మవారి ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పూజలు నిర్వహించారు.








# ఏబీవీపీ ఉస్మానియ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్

**తెలంగాణ వీణ/ఓయూ:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఓయూ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న విసి కుమార్ పై ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగాఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్ష ,కార్యదర్శులు దృహన్, శివశంకర్,మాట్లాడుతూ ఆనాడు వందేమాతరం ఉద్యమానికి పురుడు పోసింది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందుండి నడిపించింది ఉస్మానియా యూనివర్సిటీ. విద్యార్థులకు చదువుతోపాటు ప్రశ్నించే తత్వాన్ని నేర్పించి అన్ని రంగాలలో రాణించేలా తీర్చిదిద్దుతున్న గడ్డ ఉస్మానియా. ఈరోజు యాజమాన్యం చేసే తప్పుడు పనులను కప్పిపుచ్చుకోవడానికి విద్యార్థుల గొంతులకు ఆనకట్ట వేస్తున్నారు యూనివర్సిటీ అభివృద్ధి గురించి ఆలోచించేవారు అయితే రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు యూనివర్సిటీకి కేటాయించే విధంగా ఆలోచించండి లేదా యూనివర్సిటీ ఫ్యాకల్టీ రిక్రూట్మెంట్ గురించి, సరిపడ హాస్టల్ వసతుల గురించి, ఫీజు రియంబర్స్మెంట్, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేసే విధంగా నాణ్యతమైన భోజనం అందించే విధంగాఇటువంటి విషయాలపై మీరు దృష్టి సారించి యూనివర్సిటీ అభివృద్ధికి పాటుపడాలని కోరుతున్నాం, కానీ మీరు విద్యార్థుల గొంతులని అణిచివేసే విధంగా మీరు ఈరోజు ఆలోచిస్తున్నారు కేవలం మీరు చెప్పే పాఠాల వల్ల విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు ఈరోజు యూనివర్సిటీ నేర్పించే నైతిక విలువలు కూడా అందులో భాగమే అని అర్థం చేసుకోవాలి అని తెలిపారు . సర్కులర్ ని వెంటనే వెనకకు తీసుకోకుంటే మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టామని తెలియజేశారు తదనంతరం విద్యార్థి హక్కులను కాలరాస్తూ విడుదల చేసిన సర్కులర్ దగ్నం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిటీ సెక్రటరీ పృధ్వీ తేజ, జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్ , స్టేట్ జాయింట్ సెక్రటరీ అలివేలిరాజు, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ కమల్ సురేష్,స్టేట్ ఎక్స్క్యూటివ్ మెంబర్స్ మరియు యూనివర్సిటీ విద్యార్థి నాయకులు చిరంజీవి, రాజశేఖర్ చేతన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# రంజాన్ పండుగ కానుకగా దుస్తులు పంపిణీ

## - మాజీ కౌన్సిలర్ వార్డ్ 1. లెనిజల పావని రవీందర్.

**రామచంద్రపురం/ తెలంగాణ వీణ**

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కావడంతో, తెల్లాపూర్ మునిసిపాలిటీలోని విద్యుత్ నగర్లోని ఎం జి ఐ ఫేజ్ 2లోని ముస్లిం కుటుంబాలకు లెలిజల పావని రవీందర్ (మాజీ కౌన్సిలర్, వార్డ్ 1, తెల్లాపూర్ మునిసిపాలిటీ) రంజాన్ కానుకగ దుస్తులను పంపిణీ చేశారు. ఆలోచనాత్మక చర్య ఈ పవిత్ర సమయంలో ఐక్యత మరియు కరుణ యొక్క స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పర్పల్లి సుధాకర్రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి మాధవరెడ్డి, పటాన్చెరు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ప్రవీణ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ మైనార్టీ అధ్యక్షుడు అక్రమ్, పటాన్చెరు నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ జావీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధులు విడుదల చేయాలి

## - బిఎస్ పథకం నిర్వహిస్తున్న పాఠశాలలపై ఆర్థిక భారం-- బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్

**కరీంనగర్ తెలంగాణ వీణ**

ప్రత్యేక వర్గాలకు చెందిన పేద విద్యార్థుల కోసం రూపొందించిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం అమలు చేస్తున్న పాఠశాలలకు వెంటనే నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 180 పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద మొత్తం 25 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ విద్యను అందిస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా అణచివేతకు గురైన వర్గాల కుటుంబాలకు చెందిన వారు, తమ కుటుంబాల్లో తొలితరం చదువుకుంటున్న వారు, ఎక్కువ మంది జోగిని వ్యవస్థకు గురైన వారి పిల్లలు, వ్యవసాయ కూలీల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు లబ్ధి చేకూర్చే ఇలాంటి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికీ రెండు సంవత్సారాల బకాయిలు సుమారు 200 కోట్ల రూపాయలు విడుదల చేయాల్సి ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వంలో వున్న ప్రజా ప్రతినిధులు తమకు అనుకూలంగా ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ యాజమాన్యాలకు 50 కోట్ల రూపాయలు మంజూరు చేయించారన్నారు. మరికొన్ని పాఠశాలలకు ఇంకా 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాల్సి ఉందనీ, త్వరితగతిన మిగతా నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలో చదువుతున్నది ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులే కాబట్టి ఇలాంటి తారతమ్యాన్ని చూపించడం చాలా బాధాకరం అన్నారు. ఇది విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టు లాంటిదని, విద్యావ్యవస్థలో అవాంతరాలు కలిగించకుండా పరిపాలనను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
జనరల్
17 సోమవారం మార్చి 2025

# నిరుపేదలకు ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు


**-హెల్త్ క్యాంపు ల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం**

**-ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన**

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-16తెలంగాణ వీణ**

సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో ఆదివారం జె.ఎస్.ఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో సుమన్ గ్యాస్ట్రో లివర్ , కిడ్నీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ వైద్య బృందం డాక్టర్ లు రాజేందర్ రెడ్డి ,దివ్య రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు పట్టణంలో నివసించే వారికి వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల వివిధ రకాల వ్యాధులను గుర్తించి ఉచితంగా చికిత్సలు నిర్వహించడంతో పాటు మందులు అందించడం గొప్ప సంకల్పం అన్నారు. గ్రామాలలో నివసించే వారు తమ శరీరంలో ఉన్న రుగ్మతలను గుర్తుపట్టారని తీరా సమయానికి ఆస్పత్రిలోకి వెళితే లక్షలలో ఫీజులు చెల్లించాల్సి వస్తుందని ముందుగానే ఇలాంటి శిబిరాల ద్వారా తమ రుగ్మతలను తెలుసుకొని జాగ్రత్తలు పడడం మంచి పరిణామం అన్నారు. వివిధ సందర్భాలలో ప్రజలకు వచ్చే వ్యాధులను గుర్తించకుండా కార్పొరేట్ వైద్యశాలలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని ముందుగానే ఇలాంటి క్యాంపుల ద్వారా తమ రుగ్మతలను తెలుసుకొని చికిత్సలు పొందాలని సూచించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలను ప్రజలకు అందించే విధంగా అన్ని రకాల వైద్యులను తీసుకొని వచ్చి త్వరలోనే సుల్తానాబాద్ లో ఐల రమేష్ ఆధ్వర్యంలో మెగా క్యాంపు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు ఆసుపత్రి వర్గాలు ఘనంగా సన్మానించారు. ఈ శిభిరంలో దాదాపు ఐదు వందల మందికి, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రేవంత్, షుగర్, బీపీ, పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేసి రిపోర్టును అందించారు. అనంతరం సుల్తానాబాద్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో యేడలా కేతకీదేవి సమేత, మల్లిఖార్జున స్వామి సహిత మహాగణపతి, శివలింగ, నందీశ్వర, నాగ ఆంజనేయ నవగ్రహం ద్వజస్థం, శ్రీకృష్ణ, శ్రీజమదగ్ని సహిత రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, జెఎస్ఆర్ ఆస్పత్రి వర్గాలు మహేందర్ రెడ్డి, రమణా రెడ్డి, కుమార్, వేని శెట్టి రాము, రమాకాంత్, మేరీ, స్వప్న, మానస కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు..






# విచ్చలవిడిగా ఫుట్ పాతులను అక్రమించుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.

**సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు**

**కరీంనగర్ తెలంగాణ వీణ**






లికరీంనగర్ నగరంలో విచ్చలవిడిగా ఫుడ్ పాతులను వ్యాపారులు ఆక్రమిస్తున్న మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడంలో గోరంగా విఫలమయ్యారని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. కరీంనగర్ నగరంలో కోట్ల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతోటి నగరమంతా సైడ్ ట్రాక్స్ ఫుడ్ పాతులు ప్రజల వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే అవి పూర్తిగా దుర్వినియోగం అవుతున్నాయని అక్రమణాలకు గురవుతున్న వాటిని కాపాడడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. ఏదో తుతు మంత్రంగా మున్సిపల్ అధికారులు అక్రమించిన వారిని చర్యలు తీసుకుంటామని చెబుతున్నారే తప్ప చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వ్యాపారాలు ఇచ్చే ఆమ్యామ్యాలకు మున్సిపల్ అధికారులు అలవాటు పడి వారికి వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన మున్సిపల్ అధికారులే భక్షకులుగా మారారని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని ఎక్కడెక్కడ వాకింగ్ ట్రాక్స్ అక్రమన గురైన వాటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాటిని ప్రజలకు నడిచేందుకు వీలుగా అందుబాటులోకి తీసుకొనిరావాలని అన్నారు. కరీంనగర్ నగరంలో మున్సిపల్ అధికారులు అలసత్వం నిర్లక్ష్యం వల్ల అక్రమాలు పెరిగిపోతున్నాయని వీరిని ఏమాత్రం అరికట్టకపోవడం విచిత్రంగా ఉందన్నారువ్యాపారులు ఇష్టం వచ్చినట్లు రోడ్లను ఆక్రమించడం ద్వారా వాహనాల పార్కింగ్, నడవడం తీవ్ర ఇబ్బంది జరుగుతుందని తెలిపారు. వీటిపై ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ఒక ప్రకటనలో సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు హెచ్చరించారు.

# జాతీయ స్థాయి కరాటే, కుంపు పోటీలలో పెద్దపెల్లి జిల్లా విద్యార్థుల ప్రతిభ

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-16తెలంగాణ వీణ**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జి .సాయి కుమార్ చీఫ్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన మూడవ జాతీయస్థాయి కరాటే, కుంపు పోటీలలో పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని విజ్ఞాన్ స్కూల్ విఘ్నేష్, కీర్తన ,ఈషా నంద హరిణి,వైష్ణవి,శ్రీహర్షిణి గవర్నమెంట్ గర్ల్స్ స్కూల్ మేఘన,పుష్ప, మీనాక్షి చరిష్మా , అభినయ్ అలాగే ఇండియన్ పబ్లిక్ స్కూల్ నుండి జి. హర్ష వర్ధన్ పలువురు బాల బాలికలు పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి పలు విభాగాల్లో బంగారు పథకాలు సాధించారు ఇట్టి విద్యార్థులను స్కూల్ యాజమాన్యం మంకీ ఫిస్ట్ కుంపు అకాడమీ మాస్టర్ జి.సతీష్, గ్రాండ్ మాస్టర్ మదన్ కుమార్ ఏఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు..






# ఆటో ప్రమాద బాధితులను పరామర్శించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి..

**కరీంనగర్ తెలంగాణ వీణ**

సుల్తానాబాద్ నుంచి పెద్దపల్లివైపు విద్యార్థులతో వెళుతున్న ఆటో రోడ్డుపై నిలిపి ఉన్న ఓ లారీని ఢీకొన్న సంఘటనలో సుల్తానాబాద్ అల్ఫోర్స్ విద్యాసంస్థలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్వల్పంగా గాయపడగా ఆదివారం కరీంనగర్ పట్టణంలోని అపోలో ఆస్పత్రి మరియు ఆదిత్య హాస్పిటల్లో చికిత్స పొందుతున్నా కిషోర్, ఆదిత్య లను.. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వి నరేందర్ రెడ్డి పరామర్శించారు.. ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు..






# వన్ నేషన్ , వన్ ఎలక్షన్( జమిలి ఎన్నికల) తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు...

**లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రజా ధనం ఆదా...**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**కరీంనగర్ తెలంగాణ వీణ**

వన్ నేషన్ , వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన వృధా ఖర్చులు తగ్గుతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమం ఆదివారం రోజున కరీంనగర్ బిజెపి జిల్లా కార్యాలయంలో ప్రోగ్రాం కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయింది అన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిని ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉంద న్నారు.కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రోగ్రాం కన్వీనర్ సాయిని మల్లేశం ,కో కన్వీనర్ మాడ వెంకటరెడ్డి , మాజీ మేయర్ శంకర్, సునీల్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# ఎస్సీ బాలురకు డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి

**గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ**

**రాష్ట్ర అధ్యక్షుడు మొగు రర రమేష్**

**కరీంనగర్ తెలంగాణ వీణ**



తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ( ఎస్సీ) లో బాలురకు తెలంగాణ రాష్ట్రంలో ఒక్క డిగ్రీ కాలేజ్ లేనందున వెంటనే ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ బాలురకు డిగ్రీ గురుకుల కళాశాలలను ఏర్పాటు చేయాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**నిజాంపేట్ తెలంగాణ వీణ**

నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామంలో లయాన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహోన్వి కంటి హాస్పిటల్ వారు ఉచితంగా కంటి పరీక్షలు చేయడం జరిగింది. గ్రామ ప్రజలు హాస్పిటల్ వారికి మరియు వారి సిబందికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.



# టిఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మ దహనం

**హుజురాబాద్ 03 మార్చి తెలంగాణ వీణ**

ఇటీవల అసెంబ్లీలో స్పీకర్ శ్రీ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్రెడ్డి ఏకవశనంతో మాట్లాడి సభ మర్యాదను మంట గలపారని ఇలా అనేక రకాలుగా దళితులను కించపరిచే విధంగా మాట్లాడిన టిఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మను పిసిసి ఆదేశాలతో హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్ మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు, చందు మల్ల బాబు ఆలేటి సుశీల ఎర్ర రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి ఆనందం దుబ్బాసి బాబు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపాక సంపత్ గడ్డం రాఘవేంద్ర గంట కిరణ్ యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల రాజు కుమార్ సందీప్ ఉపపతి రావు తాళ్లపల్లి రమేష్ తిరుపతి యండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు



# నీరజ హాస్పిటల్ వారి ఉచిత హెల్త్ క్యాంప్

**తెలంగాణ వీణ / భద్రాచలం**

భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెం మండలం చింతగుప్ప గ్రామం లో పాస్టర్ రాజేష్ చర్చ్ దగ్గర నీరజ హాస్పిటల్ భద్రాచలం వారి ద్వారా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు.సుమారు 500 మంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి, ఉచిత మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నీరజ హాస్పిటల్ డాక్టర్. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బుధవారం ఉచితం గా ఓ. పి ద్వారా వివిధ రకాల రక్త పరీక్షలు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించినటువంటి నీరజ హాస్పిటల్ బృందాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ నీరజ రెడ్డి డాక్టర్. శ్రీకాంత్ రెడ్డి,డాక్టర్. సబిత రెడ్డి, సుధాకర్ రెడ్డి,ప్రదీప్ కుమార్ ,రాజేష్,ప్రసాద్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.









GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చడం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# పొట్టిశ్రీరాములు పేరు మార్చాల్సిన అవసరం ఏముంది?

ఆయన గొప్ప దేశభక్తుడు...స్వాతంత్ర్య సమరయోధుడు

హరిజనోద్ధరణ ఉద్యమం చేశారనే సంగతి మర్చిపోయారా?

ఆంధ్రా మూలాలుంటే పేర్లు మార్చేస్తారా?

ట్యాంక్ బండ్ పై ఉన్న ఆంధ్రుల విగ్రహాలను తొలగించే దమ్ముందా?

తక్షణమే చేసిన తప్పును సరిదిద్దుకోండిలి

దేశభక్తులు, ఆర్యవైశ్యలకు క్షమాపణ చెప్పండి

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ లో పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఘన నివాళి అర్పించిన సంజయ్

**కరీంనగర్ బ్యూరో తెలంగాణ వీణ**

పొట్టి శ్రీరామలు పేరును తొలగించడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేంద్ర మంత్రిని కలిసిన ఆర్యవైశ్య సంఘం

పొట్టి శ్రీరాములు పేరిటనున్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరును తొలగిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడంపట్ల కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టిశ్రీరాములు గొప్ప దేశభక్తుడు, గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆర్యవైశ్యుల ఆరాధ్య నేత అని కొనియాడారు. అట్లాంటి గొప్ప నేత పేరును మార్చాల్సిన అవసరం ఏముందని మండిపడ్డారు. "సురవరం ప్రతాపరెడ్డి అంటే మాకు గౌరవముంది. తెలుగు భాష ఉన్నతికి క్రుషి చేశారు. తెలుగు భాషాభివ్రుద్ధికి ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు ఆయన పేరును పెట్టుకుంటే అభ్యంతరం లేదు. కానీ పొట్టి శ్రీరాములు తొలగించి అవమానించడం కరెక్ట్ కాదు"అని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు స్వయంగా అల్పాహారం అందించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ బండి సంజయ్ కు వినతి పత్రం అందజేశారు. సీపీఐ నాయకులు ప్రతిపాదిస్తే... సీఎం రేవంత్ రెడ్డి తన కులాభిమానంతోనే పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదించారని వాపోయారు. సీఎం తీరు దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులతోపాటు ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దీనిని అడ్డుకోవాలని, అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించకుండా గవర్నర్ ను కోరాలని అభ్యర్థించారు.

అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ... "పొట్టి శ్రీరాములంటే%ౌ%. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష ప్రాణాలర్పించిన అమరజీవి మాత్రమే కాదు%ౌ%గొప్ప దేశభక్తుడు. స్వాతంత్ర్య సమరయోధుడు. మంచి ఉద్యోగం, ఆస్తిపాస్తులను వదిలేసుకుని దేశం కోసం పోరాడిన వ్యక్తి. మహాత్మాగాంధీజీ ఇష్టమైన వ్యక్తి. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించిండు.





సత్యాగ్రహ, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 3సార్లు జైలుశిక్ష అనుభవించిండు. చరఖా వ్యాప్తికి కృషి చేసిండు. హరిజనోద్యమం కోసం అనేక పోరాటాలు చేసిన నాయకుడు. "పొట్టి శ్రీరాములు లాంటోళ్లు నావద్ద 10 మంది ఉంటే చాలు%ౌ% ఎప్పుడో భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చేటోడిని"అని మహాత్మాగాంధీ బహిరంగంగానే చెప్పారంటే ఆయన ఎంత గొప్పవాడో అర్ధం చేసుకోవాలి. అట్లాంటి మహనీయుడు పేరును తొలగించి తీరని అవమానం చేయడమేంది?"అని మండిపడ్డారు.మహనీయులను కాంగ్రెస్ పార్టీకి అవమానించడం అలవాటుగా మారిందన్నారు. "ఆనాడు అంబేద్కర్ ను కూడా అడుగడుగునా అవమానించింది. ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేసిన పొట్టి శ్రీరాములును కూడా పిచ్చివాడిగా ముద్ర వేయాలని చూసింది." అని పేర్కొన్నారు. "ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరాములు పేరును తొలగించిన కాంగ్రెస్ ప్రభుత్వం... ఎన్టీఆర్ పార్క్ కు ఆయన పేరును తొలగించే దమ్ముందా? కాసు బ్రహ్మానందరెడ్డి, నీలం సంజీవరెడ్డి పేరిట ఉన్న పార్కులకు వాళ్ల పేర్లను తొలగించే దమ్ముందా? కోట్ల విజయభాస్కర్ పేరిట ఉన్న స్టేడియంకు ఆ పేరును తొలగించే దమ్ముందా? అంతేందుకు ట్యాంక్ బండ్ పై అనేక మంది ఆంధ్రుల విగ్రహాలున్నాయి. వాటిని కూడా తొలగిస్తారా?..."అని ప్రశ్నించారు."ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుకుని పొట్టిశ్రీరామలు పేరును యధాతథంగా తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే ఆర్యవైశ్య సమాజానికి, దేశభక్తులందరికీ సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కోరుతున్నాం."అని పేర్కొన్నారు.

# రంగనాయక సాగర్ కాల్వ పనులు సత్వరమే పూర్తి చేయాలి

## - రైతు దీక్షలకు సంఘీభావం తెలిపిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.

**తెలంగాణ వీణ మార్చి 16**

**ఇల్లంతకుంట**

కేవలం 10 కోట్ల రూపాయల కేటాయిస్తే 9500 ఎకరాలు సాగులోకి వచ్చే రంగనాయక సాగర్ కాలువ పనులు తక్షణమే పూర్తి చేయాలని 14 రోజులుగా ఎర్రటి ఎండలో దీక్షలు చేస్తున్న మహిళలు రైతులు గోస పట్టకుండా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎంపీ బండి సంజయ్ ఎందుకు ఉన్నట్లని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి విమర్శించారు ఆదివారం ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ రంగనాయక సాగర్ కాల్వ వద్ద గత 14 రోజులుగా రైతులు చేస్తున్న రైతుల దీక్షలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ప్రజలకు అమలు చేస్తానన్న హామీలు అమలు జరిగేలా ఈ బడ్జెట్ లో కేటాయింపులు ఉండాలన్నారు. రైతు రుణమాఫీ పూర్తి కాలేదని ఇంకా 10వేల కోట్లు ఇవ్వలేదన్నారు రైతు భరోసా ఇవ్వలేదు, రైతు కూలీలు కి 12 వేలు ఇవ్వలేదన్నారు మహిళలకు 2500లు ఇవ్వలేదన్నారు దళితులకు 12లక్షలు ఇవ్వలేదన్నారు .2లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇంకా అమలు లేదన్నారు పెన్షన్ల పెంపు ఊసే లేదన్నారు ఇందిరమ్మ ఇల్లు ఇప్పటి వరకు ఊసేలేదన్నారు రాష్ట్రంలో 30లక్షల కుటుంబాలకు ఇల్లు లేవన్నారు ప్రభుత్వం హామీలు ఈ బడ్జెట్ లో పరిష్కారం చూపేలా ఉండాలన్నారు ఎస్సీ ,ఎస్టీలకు జనాభా ప్రతిపాదికన కేటాయింపులు చేస్తున్నారు ఖర్చు పెట్టడం లేదన్నారు

బీసీ.మైనారిటీ లకు ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదన్నారు ప్రజల్లో



ఇప్పటికే వ్యతిరేకత పెరుగుతుందన్నారు. హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ కు పతనం తప్పదన్నారు. రంగనాయక సాగర్ కాలువ సమస్య పరిష్కారం అయ్యే వరాకు అండగా ఉంటామన్నారు 10 కోట్లు ఖర్చు పెట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సరికాదన్నారు రైతులు తిరగబడితే ప్రభుత్వం గల్లంతు అవుతుందన్నారు ,ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గన్నేర%శీ% నర్సయ్య యువజన సంఘాల సభ్యులు రైతులు మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు

## - అక్రమ కట్టడాల పై అధికారుల కొరడా..-ం- అక్రమ కట్టడాలపై స్పందించిన జిల్లా ఆర్డీవో

**తెలంగాణ వీణ గుండాల మండలం మార్చి 16**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ కు కూత వేటు దూరంలో ప్రభుత్వ స్థలం ఉంది ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కట్టడాలపై ఆర్డీఓ, ఎంపీడీవో ఆదేశాల మేరకు మండల గ్రామపంచాయతీ కార్యదర్శి అక్రమ కట్టడాల నిర్మాణాల పై చర్యలు తీసుకున్నారు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తామని గతంలోనే అధికారులు వారికి నోటీసులు అందజేశారు, అయినా అధికారుల మాటలు పెడచెవున పెడుతూ అధికారుల మాటలను లెక్కచేయకుండా అక్రమదారులు నిర్మాణాలు కొనసాగిస్తున్నారు, అధికారులు ఎన్నిసార్లు చెప్పినా వారు వినకపోవడంతో జిల్లా ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు, ఆర్డీఓ స్పందించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని నిర్మాణానికి సంబంధించిన పరికరాలను గ్రామ కార్యదర్శి సహకారంతో గ్రామపంచాయతీ కార్యాలయానికి తరలించారు, ఇలాంటి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తే కూల్చివేతలు తప్పవని వారికి తెలిపారు, ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.

# 5 వ వార్డ్ లో సమస్యలు పరిష్కరించాలి

## - సిపిఎం నాయకులు డిమాండ్

**హుజూర్ నగర్ రూరల్, మార్చి 16, తెలంగాణ వీణ**

హుజూర్ నగర్ పట్టణంలోని 5 వ వార్డ్ లో గల సుందరయ్య నగర్ వీధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార పోరుబాట యాత్రలో భాగంగా 5వ వార్డులో ని సమస్యల ను పరిశీలించి నాయకులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో డ్రైనేజీలన్నీ చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసనతో దోమలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మురికి కాలువలు శుభ్రం చేయాలని మున్సిపాలిటీ వారిని ఈ సందర్భంగా కోరారు. మిషన్ భగీరథ త్రాగు నీరు రావట్లేదని త్రాగేందుకు నీరు రాక ఇబ్బందులు పడుతున్నామని వార్డు ప్రజలు తెలిపారు అన్నారు. అంటే ఒక చోట్ల వీధిలైట్లు రావడం లేదని కొన్నిచోట్ల వీధిలైట్లు వేయాల్సి ఉందని చెప్పారు అన్నారు. మున్సిపాలిటీ అధికారులు సంబంధిత వార్డు అధికారి ఈ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఆయన కోరారు. వార్డులో నిరుపేద కూలీలు ఎక్కువగా ఉన్నారని వారికి ఇండ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపి ఎం నాయకులు దుగ్గి బ్రహ్మం, తురక వీరయ్య, చిన్నం వీర మల్లు, శీలం వెంకన్న, రేపాకుల వీరస్వా మి, ఇందిరాల త్రివేణి, పంగా వెంకటి, తురక వెంకన్న, బత్తిని అక్కమ్మ, దాసరి సుభద్ర తురక ముట్టమ్మ, బుద్ధి ప్రియాం క, శీలం సావిత్రి, ఝాన్సీ, గోనెల వెంకటమ్మ, తురక విజయ్, తురక వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## - భార్గవ్ సైదులు

### ముకుందాపురం గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నగేష్

**నేరేడుచర్ల (తెలంగాణ వీణ) మార్చి 16**

రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్కల నాగరాజు ఆదేశానుసారంతో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట రెడ్డి గారి సూచనల మేరకు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మండల పరిధిలోని ముకుందపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పల్లె నాగేష్ ను నియమిస్తూ అట్టి నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు మరియు మండల ప్రధాన కార్యదర్శి పెదపంగ అజయ్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భార్గవ్ సైదులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో ఎస్సీల అభివృద్ధికి ఈ కమిటీలు ఎంతో దోహదపడతాయని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త మరియు ఎస్సీ సెల్ నాయకులు చురుకుగా పని చేయాలని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముకుందపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పగిడి నవీన్ , ముకుందపురం గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పల్లె భాస్కర్ మరియు పగిడి అఖిల్ మండల యూత్ కార్యదర్శి , కాశయ్య , శ్రీను , నాగయ్య , సైదులు సామ్ సోన్ , అంజయ్య , సంపత్ , మహేష్ , గౌతమ్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో నూతన శ్రీనివాస ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ప్రారంభం

**మాడ్గులపల్లి ఫిబ్రవరి 16 తెలంగాణ వీణ**

మాడుగులపల్లి మండలంలోని కొత్తగూడెం గ్రామ శివారులో మాడుగులపల్లి వైస్ ఎంపీపీ సూది రెడ్డి సుమలత శ్రీనివాస్ రెడ్డి, గుర్రం లింగారెడ్డి కలిసి నూతనంగా నిర్మించిన శ్రీనివాస ఇండస్ట్రీస్ రైస్ మిల్లును ఆదివారం మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతులు ధాన్యం విక్రయించడానికి ఇటు మిర్యాలగూడ, అటు నల్లగొండకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను మండలంలోనే రైతుల ప్రయోజనార్ధం రైస్ మిల్లు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిల్లు ప్రారంభోత్సవంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి,ముదిరెడ్డి సుధాకర్రెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్రమాద నరేందర్ రెడ్డి,ఎర్రమద సైదిరెడ్డి,వెంకట్రెడ్డి,రాంరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తండు సైదులు గౌడ్ పిచ్చిరెడ్డి,సైదులు యాదవ్, కిట్టు రెడ్డి తదితరులు పాల్గొన్నారు





# కార్తికేయ ఆసుపత్రిని ప్రారంభించిన మాజీ ఎంపీ సోయం బాపూరావు

**జన్నారం16మార్చి (తెలంగాణ వీణ )**

ఆదిలాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనిలో డాక్టర్ సుమలత శ్యామ్ ప్రసాద్ కు చెందిన కార్తికేయ ఆసుపత్రిని మాజీ మంత్రి సోయం బాపూరావు ప్రారంభిచారు ముందుగా ఆసుపత్రికి చేరుకున్న మాజీ ఎంపీ ని ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం మాజీ ఎంపీ సోయం బాపూరావు రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రి ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సోయం బాపూరావు మాట్లాడుతూ ఆదిలాబాద్ పట్టణం తో పాటు చుట్టూ పక్కా గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చేర్మెన్ సెడ్మకి ఆనంద్ రావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, తలమడుగు జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు , టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి, మాజి ఎంపిపి అట్లా గోవర్ధన్ రెడ్డి, అడెల్లు తదితరులు పాల్గొన్నారు




# పోలీసులమని చెప్పి అక్రమ వసూళ్లు చేస్తున్న అంతర్ జిల్లా ముఠా అరెస్టు

## - రెండు బైకులు , నాలుగు సెల్ ఫోన్లు , రూ 24,900 రికవరీ

**తెలంగాణ వీణ న్యూస్ హుజూర్నగర్**


పోలీసులమని చెప్పి బంగారు షాపుల యజమానుల నుంచి అక్రమంగా డబ్బులు వసూళ్ళకు పాల్పడుతున్న నలుగురిని పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు హుజూర్ నగర్ సి ఐ చరమందరాజు తెలిపారు . హుజూర్ నగర్ పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి ఐ తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీనిధి జ్యువాలరి షాప్ యజమాని తుడిమల్ల నవీన్ కుమార్ కు ఈ నెల 8 న పోలీసు డిపి ఉన్న ఫోన్ నెంబరు తో కుప్పం ఎస్ ఐ ని మాట్లాడుతున్నాని ఫోన్ చేసి ఇక్కడ జరిగిన చోరీ సొత్తును మీ షాపులో అమ్మినట్లు నేరస్తులు ఒప్పుకున్నారని అది రికవరీ చేసి మీపై కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని,అలా జరగకూడదంటే డబ్బులు పంపించాలని బెదిరించారు . దీంతో బయపడిన సదరు షాపు యజమాని రూ 10వేలు ఫోన్ పే ద్వారా పంపించారు. కొద్దిసేపటి తరువాత తాను అటువంటి పనిచేయలేదని నిర్ధారించుకుని వచ్చిన బెదిరింపు కాల్ పై హుజూర్ నగర్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు . కేసు నమోదు చేసిన ఎస్ ఐ ముత్తయ్య నేరస్తులు ఉపయోగించిన సెల్ ఫోన్ ఆదారంగా దర్యాప్తు ప్రారంబించారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా శనివారం గోపాలపురం శివారులో వాహనాల తనిఖీ చేపట్టారు . రెండు ద్వి చక్ర వాహనాలపై హుజూర్ నగర్ వైపు వస్తున్న 4 గురిని అనుమానంతో ఆపి విచారించారు . పోలీసుల విచారణలో నల్లగొండ జిల్లా నిడమానూర్ గ్రామానికి చెందిన చింతలచెర్వు ప్రశాంత్ లారీ క్లీనర్, చింతలచెర్వు అక్షిత్ కుమార్ , షేక్ ఇర్ఫాన్ పశువుల వ్యాపారం, నల్లగొండ కు చెందిన షేక్ వాజీద్ లు ఈజీగా డబ్బులు సంపాదించాలానే ఉద్దేశ్యంతో ముఠా గా ఏర్పడ్డారు. గూగుల్ మ్యాప్ లో బంగారం షాప్ ల, యాజమానుల వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు . ఇంటర్ నెట్ నుంచి పోలీసుల ఫోటోలు సేకరించి వాటిని సెల్ నెంబర్లకు డిపి లుగా పెట్టుకుని .... ఏడాదికాలంగా పలువురు బంగారం దుకాణాదారులను బెదిరించి అక్రమంగా వసూళ్లకు పాల్పడ్డట్లు నేరం అంగీకరించారు . చింతలచెర్వు ప్రశాంత్ ఈ నెల మొదటి తేదీన తిరుమలగిరి గ్రామానికి చెందిన శివ కుమార్ జ్యుయలరీ షాపు యజమానికి ఫోన్ చేసి రాజంపేట్ ఎస్ ఐ మాట్లాడుతున్నాని చోరీ సొత్తు కొన్నావు అని నీపైన కేసు కాకుండా ఉండాలంటే లక్ష రూపాయలు కావాలని బెదిరించాడు . దీంతో షాపు యజమాని రూ 52 వేలు ఫోన్ పేచేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ ఫోన్ లు రూ 24,900 నగదు రికవరీ చేసి రిమాండుకు తరలించినట్లు సిఐ తెలిపారు . పోలీసులు, ప్రభుత్వాదికారుల మని చెప్పి డబ్బులు డిమాండ్ చేస్తే పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని కోరారు . మీడియా సమావేశంలో శంభయ్య,నాగరమేష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ మహిళా ఉద్యోగిగా ఏపీవో మెండె దివ్యశ్రీ

**తెలంగాణ వీణ రాయికల్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ మండల ఉపాధి హామీ పథకం లో తన అద్భుతమైన సేవలను అందించిన అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఏపీవో) మెండె దివ్యశ్రీ ఉత్తమ మహిళా ఉద్యోగిగా ఎంపికయ్యారు.దివ్యశ్రీ తన కృషి,నిబద్ధత,పట్టుదలతో ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మహిళా శక్తికి నిలువుటద్దంగా



నిలిచారు.ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల్లో విజయవంతంగా అమలు చేసి,అనేక కుటుంబాలకు ఉపాధి కల్పనలో కీలక భూమిక పోషించారు. ఆమెకు ఈ గుర్తింపు లభించడం ద్వారా, సమాజంలో మహిళా సాధికారతకు ఆమె చూపించిన మార్గదర్శకత్వానికి,సేవా స్ఫూర్తికి ఘనమైన ప్రతిఫలంగా నిలిచింది.ఈ సందర్భంగా ఆదివారము ఆమెను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్,అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సన్మానించారు.

# హుజురాబాద్ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

## - కౌశిక్ రెడ్డి

**లిహుజురాబాద్ 16 మార్చి తెలంగాణ వీణ**

హుజురాబాద్ హై స్కూల్ మైదానంలో హాకీ పోటీలను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు జిల్లా రాష్ట్ర స్థాయిలలో క్రీడాకారులు రాణించి జాతీయస్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు




# ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చెల్లెలి వివాహ వేడుకల్లో పెద్దల ఆశీర్వాదాలు

**జన్నారం 16 మార్చి (తెలంగాణ వీణ )**

ఉట్నూర్ మండలంలోని కల్లూరుగూడ గ్రామంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పెద్దనాన్న కూతురు వివాహ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వివాహ వేడుకల్లో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో పాటు ఆసిఫాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు,జైనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు,హెడ్ మాస్టర్ ఆత్రం భాస్కర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూ-వరులకు ఆశీర్వదించి,కానుకలు అందజేశారు.





# మన ప్రియతమ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సుతో

## - ముస్లీం మైనారిటీ అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుండే ప్రభుత్వ పరిపాలనలో

**తెలంగాణ వీణ న్యూస్ హుజూర్నగర్ :**

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం మర్రిగూడెం గ్రామంలో నూరానీ మసీద్లో ముస్లిం సోదరుల కొరకు మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎస్ డి అజ్మతుల్లా గారు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులతో విందు కార్యక్రమాన్ని ప్రారంభం చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, మాజీ ఎంపీపీ గుడెపు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ కార్య నిర్వాహక అధ్యక్షులు దొంగరి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ మచ్చ వెంకటేశ్వర్లు, మొక్క ఆదినారాయణ, వెంకట్ నర్సు, ఎరగని బిక్షం ,ఎరగాని నరసింహారావు, ఉత్తమ్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అనీఫ్ బాయ్, రబ్బాని, ఎస్ డి జాన్మియా, మైనుద్దీన్, మీరా సాబ్, గళ్ళ శీను, మల్లేష్, తదితరులు









# భారీ ధరకు అమ్ముడుపోయిన నాని 'హిట్ 3' ఓటీటీ రైట్స్

అగ్ర కథానాయకుడు నాని సినిమా సినిమాకి తన మార్కెట్‌ను పెంచుకుంటూ పోతున్నాడు. హాయ్ నాన్న, సరిపోదా శనివారం సినిమాలతో హిట్లు అందుకున్న నాని రీసెంట్‌గా కోర్ట్ సినిమాతో మరో హిట్‌ని ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ఓటీటీ రైట్స్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.%ఈ సినిమా ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ ఏకంగా రూ.54 కోట్లకు దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు వైరల్‌గా మారాయి. సినిమా సినిమాకు నాని డిమాండ్ పెరుగుతుండడంతో ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రీసెంట్‌గా కోర్ట్ హిట్టవ్వడం, ఇప్పుడు ఓటీటీ డీల్ చూస్తుంటే నాని పట్టిందల్లా బంగారమవుతుందని టాక్ వినిపిస్తుంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు.



# పండంటి బిడ్డకి జన్మనిచ్చిన మహాతల్లి..

## నెట్టింట వైరల్ అవుతున్న జాహ్నవి పోస్ట్


యూట్యూబ్‌ని ఎక్కువగా ఫాలో అయ్యే వారికి మహాతల్లి అంటే ఇట్టే తెలిసిపోతుంది. యూట్యూబ్‌లో సందడి చేసే జాహ్నవి దాసెట్టి అనే పేరు కంటే 'మహాతల్లి' అంటేనే ఇట్టే గుర్తుపడుతుంటారు. సోషల్ మీడియా గురించి కనీస అవగాహన ఉన్న ఎవ్వరికైనా ఈ మహతల్లి చాలా సుపరిచితురాలు. యంగ్ అమ్మాయిలు మహాతల్లిని బాగా ఫాలో అవుతుంటారు. అన్ని రకాల విషయాలను తన వీడియోల్లో ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ఈమె యూట్యూబ్ ఛానల్‌కు దాదాపు 20 లక్షల సబ్‌స్క్రైబర్లు ఉన్నారంటే జాహ్నవి క్రేజ్ ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు.%మహాతల్లి అలియాస్ జాహ్నవి దాసెట్టి తాజాగా గుడ్ న్యూస్ చెప్పింది. తాను తల్లిగా ప్రమోషన్ పొందినట్టు సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఆదివారం (మార్చి 16) ఇన్ స్టా గ్రామ్ పోస్ట్ ద్వారా తనకు ఆడబిడ్డ పుట్టిన విషయాన్ని తెలియజేసింది. దీంతో జాహ్నవికి అభిమానులు, పలువురు సినీ ప్రముఖుల, నెటిన్స్ పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కాగా సుశాంత్ రెడ్డి అనే వ్యక్తిని జాహ్నవి ప్రేమించి పెళ్లి చేసుకుంది.. గతేదాది గర్భం దాల్చినట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన ఈ మహాతల్లి ఎప్పటికప్పుడు తన ప్రెగ్నెన్సీ జర్నీని ఫొటోలు, వీడియోల రూపంలో షేర్ చేస్తూనే ఉంది.భర్తతో కలిసి ఫోటోలు దిగుతూ వాటిని సోషల్ మీడియాలో పంచుకుంటూనే ఉంది. తాజాగా తమ వైవాహిక బంధానిక ప్రతీకగా ఒక పండంటి బిడ్డను తమ జీవితంలోకి ఆహ్వానించడంతో ఫుల్ ఖుషీ అవుతుంది. జాహ్నవి సొంతూరు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ కాగా, ఆమె నిఫ్ట్‌లో ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు చదివింది. కానీ షార్ట్ ఫిల్మ్ తో కెరీర్ ప్రారంభించింది. మొదట్లో షార్ట్ ఫిలిం డైరెక్టర్ హరీశ్ నాగరాజుతో కలిసి కొన్ని లఘు చిత్రాలు చేసింది. ఈ క్రమంలోనే మహాతల్లి- మహానుభావుడు అనే వెబ్‌సిరీస్‌లో నటించింది. ఈ వెబ్ సిరీస్‌తోనే జనాలు ఆమెని మహాతల్లిగా గుర్తుంచుకున్నారు.ఇక ఆ తర్వాత మహా తల్లి పేరుతో తనే సొంతంగా ఓ యూట్యూబ్ ఛానెల్ ప్రారంభి దాంతో ఫుల్ ఎంటర్‌టైన్ చేస్తుంది.



# 'పుష్ప 3' వచ్చేది అప్పుడే..

## క్లారిటీ ఇచ్చిన మైత్రీ మూవీ మేకర్స్

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్' (%ూబంష్త్రజూఖు ఒష్త్రవ =బశ్రీవ%). సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. గతేడాది డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. దాదాపు రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ప్రభాస్ బాహుబలి 2 పేరు మీద ఉన్న అత్యధిక వసుళ్ల రికార్డును అధిగమించింది. అయితే ఈ సినిమా చివరిలో పార్ట్ 3 ఉండబోతుందంటూ చిత్రబృందం హింట్ ఇచ్చి వదిలేసింది.పుష్ప 3 ది ర్యాంపేజ్ అంటూ 3వ భాగం రాబోతుండగా.. అసలు ఈ ప్రాజెక్ట్ ఉంటుందా అనే డౌట్ అటు అల్లు అర్జున్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌కు కూడా కలిగింది. అయితే 3వ భాగం ఉందని తాజాగా తెలిపాడు ఈ చిత్ర నిర్మాత మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. నితిన్ కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ విజయవాడలోని దుర్గమ్మను దర్శించుకుంది. అనంతరం చిత్రనిర్మాత ప్రెస్‌మీట్‌తో మాట్లాడుతూ.. రిపోర్టర్స్ పుష్ప 3 ప్రస్తావన తీసుకురాగా.. పుష్ప 3పై రవిశంకర్ స్పందిస్తూ.. పుష్ప 3 ర్యాంపేజ్ ఉందని.. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభించి.. 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు రవిశంకర్ వెల్లడించాడు.




# పవన్ కళ్యాణ్, మహేష్ బాబుల దగ్గర నుండి వాటిని దొంగిలించాలని అనుకుంటున్నా..

## నితిన్ షాకింగ్ కామెంట్స్

యంగ్ హీరో నితిన్ ఇప్పుడు మంచి హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆయన నుండి కొన్నాళ్లుగా ఒక్క హిట్ కూడా రాలేదు. ప్రస్తుతం నితిన్ రాబిన్ హుడ్ మూవీ ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నాడు. ఈ మూవీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ చిత్రంగా రూపొందగా, ఈ మూవీని వెంకీ కుడుముల తెరకెక్కించారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించింది.. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేయగా, జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు కూడా సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. మార్చి 28న థియేటర్స్‌లోకి రానుంది ఈ చిత్రం.

అప్పట్లో వెంకీ కుడుముల తెరకెక్కించిన భీష్మ సినిమా తర్వాత నితిన్‌కి చెప్పుకోదగ్గ హిట్ ఒక్కటి కూడా లేదు.మళ్లీ తన కెరీర్ గాడిలో పడాలంటే వెంకీ కుడుముల అయితేనే కరెక్ట్ అనుకున్నారేమో ఏమో కాని ఆయనతో రాబిన్‌హుడ్ సినిమా చేయగా, ఈ సినిమాకి సంబంధించిన అన్నీ పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం ప్రమోషన్ కార్యక్రమాలతో చాలా బిజీగా ఉన్నారు. కెరీర్‌లో పర్ఫెక్ట్ హిట్ కోసం వెయిట్ చేస్తున్న నితిన్ ఈ సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌తో ఉన్నారు. అయితే ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా నితిన్‌కి ఆసక్తికర ప్రశ్నలు ఎదురుయ్యాయి. పలువురు టాలీవుడ్ హీరోల ఫొటోలని చూపిస్తూ వారి నుండి ఏ విషయం దొంగిలించాలని అనుకుంటున్నారు అని నితిన్‌ని ప్రశ్నించగా ఆయన ఆసక్తికర సమాధానాలు ఇచ్చారునాని నుండి ఈగ చిత్రాన్ని తస్కరించాలని అనుకుంటున్నాను. స్క్రిప్ట్ సెలక్షన్ బాగుంటుంది, కాబట్టి దానిని దొంగిలించాలని అనుకుంటున్నాను. ఎన్టీఆర్ నుండి డైలాగ్ డెలివరీ, మహేష్ బాబు నుండి అందం, స్వాగ్, పవన్ కళ్యాణ్ నుండి అన్ని విషయాలు, ప్రభాస్ నుండి ఆయన వ్యక్తిత్వం రాజసం, విజయ్ దేవరకొండ రౌడీ క్యారెక్టర్ తస్కరించాలని అనుకుంటున్నాను అని స్పష్టం చేశారు నితిన్. ఇక శ్రీలీలకి అదే ప్రశ్న ఎదురు కాగా, కాజల్ నుండి కళ్లు, అనుష్క నుండి హైట్, వ్యక్తిత్వం అందిపుచ్చుకోవాలని అనుకుంటున్నాను అని చెప్పుకొచ్చారు నితిన్. ప్రస్తుతం ఆయన చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# వడోదర ఘోర రోడ్డు ప్రమాదం.. లా స్టూడెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన దేవర బ్యూటీ జాన్వీ కపూర్..!

గుజరాత్ వడోదరలో ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగింది. కరేలిబాగ్ ప్రాంతంలో వేగంగా వచ్చిన కారు ఐదుగురిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. లా స్టూడెంట్ రక్షిత్ చౌరాసియా (20) అనే నిందితుడు గంటకు 120 కిలోమీటర్ల వేగంతో కారును నడుపుతూ వచ్చి.. నియంత్రణ కోల్పోయి పాదచారులను ఢీకొట్టినట్లుగా ప్రత్యక్ష సాక్షులు ఆరోపించారు. ఈ ఘటనపై బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ఘటనపై తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఘటన చాలా భయానకంగా ఉందని.. ఎవరైనా ఇలా ఎలా ప్రవరిస్తారంటూ మండిపడింది.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written